నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

శుక్రవారం 10 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 10, 2023 | KAMAREDDY | పేజీలు : 12 PAGES




**మా మద్దతు మీకే..** స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతు తెలుపుతూ తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న ఆటోనగర్ యూనియన్ ప్రతినిధులు

-IV లో..

కామారెడ్డిలో నామినేషన్ వేస్తున్న సీఎం కేసీఆర్, పక్కన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ముజీబుద్దీన్, నిట్టు జాహ్నవి, సోమ భరత్



# ఉద్యమ గడ్డపై జనహోరు..

- కదిలొచ్చిన పల్లెలు.. తరలివచ్చిన ప్రజలు
- ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్
- కామారెడ్డిలో నామినేషన్ వేసిన కేసీఆర్
- బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- సీఎం ప్రసంగానికి ఫిదా.. చప్పట్లు, ఈలలతో మద్దతు ప్రకటించిన జనం
- గులాబీ శ్రేణుల్లో మిన్నంటిన జోష్

లోపలి పేజీల్లో

**కామారెడ్డి కదిలొచ్చింది..** కేసీఆర్‌ను చూడ లక్షలాదిగా ప్రజానీకం తరలొచ్చింది.. సీఎం కేసీఆర్ రాకతో ఉద్యమ గడ్డపై సరికొత్త ఉత్సాహం వెల్లివిరిసింది.. కామారెడ్డి నుంచి ఎన్నికల బరిలోకి దిగుతున్న ముఖ్యమంత్రి గురువారం నామినేషన్ వేశారు. అనంతరం స్థానిక డిగ్రీకళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నుంచి తరలివచ్చిన అశేష జనవాహినిని ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. కామారెడ్డి గడ్డతో పుట్టుక నుంచి తనకున్న అనుబంధం మొదలుకుని ఉద్యమ నేపథ్యం వరకు గత స్మృతులను గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధిని, జిల్లా ఏర్పాటు, మెడికల్ కాలేజీ స్థాపన సహా అనేక అంశాలను వివరించారు. మరోసారి అవకాశమిస్తే కామారెడ్డిని బంగారు తునకగా మారుస్తామని ప్రకటించారు. కేసీఆర్ వచ్చాక అన్నీ వస్తాయని, ఏడాదిన్నర కాలంలో కాళేశ్వరం జలాలను తీసుకొచ్చి కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలకు మళ్లిస్తామని హామీఇచ్చారు. సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది.

– నిజామాబాద్, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/కామారెడ్డి



సభకు తరలివచ్చిన అశేష జనవాహినికి అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

**జనసంద్రమైన కామారెడ్డి**

